క్లుప్తంగా

జిల్లాను మొదటి స్థానంలో నిలపాలి

మహబూబాబాద్: పదో తరగతి ఫలితాల్లో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రధానోపాధ్యాయుల సంఘం డైరీని మంత్రి ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ.. మన ఊరు–మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం బలోపేతం చేస్తోందన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు లచ్చిరాం, రఘునందన్, వెంకటేశ్వర్లు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ పనుల పరిశీలన

మహబూబాబాద్: జిల్లా కేంద్రంలోని సర్వేపల్లి రాధాకృష్ణన్ సెంటర్‌లోని డివైడర్ల మధ్యలో సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహ పునఃప్రతిష్ఠ ఏర్పాట్లను బుధవారం మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, కమిషనర్ ప్రసన్నరాణి, సీపీఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్‌సారథి రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో డీఈ సీహెచ్ ఉపేందర్, ఏఈ సురేష్ పాల్గొన్నారు.

జయప్రదం చేయాలి

మరిపెడ: తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి తూపురాణి సీతారాం పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ఈనెల 18న మానుకోటలో గంగపుత్ర భవనం హనుమంతుని గడ్డ ప్రాంతంలో జాతీయ పతాకావిష్కరణ చేసి సభలో ఎమ్మెల్సీ అలుగుపెల్లి నర్సింహారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు అశోక్‌రెడ్డి, వీరయ్య, మండల అధ్యక్షుడు రామ్మూర్తి, వీరస్వామి, కొమురయ్య పాల్గొన్నారు.

టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేయాలి



కురవి: జిల్లాలో టెక్స్‌టైల్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల వెంకన్న డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం సంఘం మండల అధ్యక్షుడు మల్సూర్ అధ్యక్షతన నిర్వహించారు. భారీ ర్యాలీ అనంతరం మార్కండేయ చిత్రపటానికి పూలమాల వేశారు. జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణ, వెంకటేశ్వర్లు, అశోక్, శ్రీనివాస్, కృష్ణమూర్తి, భాస్కర్, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

కుడారై మహోత్సవం

గార్ల: ధనుర్మాసోత్సవం పురస్కరించుకొని గార్ల లక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో బుధవారం కుడారై మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గోదాదేవి అమ్మవారిని అర్చకులు కేఎల్ఎన్ చార్యులు పట్టువస్త్రాలు, పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి పూజా మండపంలో వేంచింపు చేశారు. అనంతరం శ్రీ ఆకారంలో 108 గంగాళాలు పెట్టి అందులో దివ్యపాయసం పెట్టి, కుడారై వెల్లుశీర్ అను పాశురంను, భక్తులందరి చేత చదివించి గోవింద నామస్మరణలతో దివ్య పాయసాన్ని గోదాదేవికి సమర్పించారు.

క్రీడా దుస్తుల పంపిణీ

దోర్నకల్: స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో బిగ్ హెల్ప్ ఫర్ ఎడ్యుకేషన్ సంస్థ నుంచి 12 మంది బాలికలు, 12 మంది బాలురకు బుధవారం క్రీడాదుస్తులతోపాటు క్రీడా పరికరాలను ప్రధానోపాధ్యాయురాలు మరియా మాణిక్యం, బిగ్ హెల్ప్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.మాధవరావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ శ్యాంబాబు, ఉపాధ్యాయులు సునీల్‌కుమార్, అప్పిరెడ్డి, ప్రసాద్, మధు, రాజేశ్వర్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు ముగ్గుల పోటీలు

బయ్యారం: మండలంలోని సుద్దరేవు ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి సందర్భంగా బుధవారం విద్యార్థులకు ముగ్గుల, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. అనంతరం బహుమతులు అందజేశారు. హెచ్ఎంలు హెచ్ఎం శ్రీనివాస్, బాబు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.
కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌లోని ఎన్టీఆర్‌నగర్‌లో గల ప్రాథమిక పాఠశాలలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. హెచ్ఎం రమాదేవి, ఉపాధ్యాయుడు యాదగిరి ఉన్నారు.

14న ముగ్గుల పోటీలు

నెహ్రూసెంటర్: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సీపీఐ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీన ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగుకుమార్ బుధవారం తెలిపారు. ఆసక్తి కలిగిన మహిళలు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రథమ బహుమతి రూ.5,016, ద్వితీయ రూ. 3,016, తృతీయ రూ.2016, నాల్గో బహుమతి రూ.1016 అందజేనున్నట్లు తెలిపారు. వివరాలకు 98664 79666, 96660 38001 ,90100 04586 నంబర్లను సంప్రదించాలన్నారు.

‘కంటివెలుగు’ను విజయవంతం చేయాలి



నెల్లికుదురు: కంటివెలుగుపై అవగాహన కల్పిస్తున్న అధికారి మురళీధర్



దోర్నకల్: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అధికారులు

నెల్లికుదురు: ఈనెల 18నుంచి నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమం గ్రామాలల్లో ప్రజాప్రతినిధులు, అధికారుల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని డిప్యూటీ జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మురళీధర్ ఏఎస్ఎంలు, సూపర్ వైజర్లు, వైద్య సిబ్బందికి సూచించారు. స్థానిక పీహెచ్‌సీలో బుధవారం కంటి వెలుగు టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షల కార్యక్రమాన్ని అందరితో కలిసి జయప్రదం చేయాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డాక్టర్లు అన్వేష్, శారద, విజయకుమార్, సీహెచ్ఓ వనాకర్ రెడ్డి, డిప్యూటి పారామెడికల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, యాకయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.
దోర్నకల్: ఈనెల 18నుంచి ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు కోరారు. స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో బుధవారం కంటి వెలుగు కార్యక్రమంపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో కమిషనర్ మాట్లాడారు. 15 వార్డులకు సంబంధించి కంటి వెలుగు కార్యక్రమం కోసం జైన్‌భవన్, బిషప్ కాంపౌండ్‌లోని డీడీ హైస్కూల్, బిషప అజరయ్య ఫంక్షన్ హాలు, ఎస్సీ బీసీ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలల్లో శిబిరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వాంకుడోత్ వీరన్న, పీహెచ్‌సీ వైద్యులు వేణు మాధవరావు, సీహెచ్ఓ వీరబాబు, మున్సిపల్ ఏఈ హార్థిక తదితరులు పాల్గొన్నారు.

పోస్టుల అమ్మకాలపై విచారణ జరపాలి



నిరసన తెలుపుతున్న నాయకులు

మహబూబాబాద్ అర్బన్: గిరిజనశాఖ ఏకలవ్య గురుకులాల్లో అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పోస్టుల అమ్మకాలపై సమగ్ర విచారణ జరపాలని లంబాడీ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుగులోత్ భీమానాయక్, జిల్లా అధ్యక్షుడు బోడ రమేష్‌నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన ఆర్సీఓ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా భీమానాయక్ మాట్లాడుతూ.. మహబూబాబాద్ జిల్లా ఏకలవ్య గురుకులాల్లో ఇటీవల ఖాళీగా ఉన్న అవుట్‌సోర్సింట్, కాంట్రాక్టు పోస్టుల కోసం గతేడాది డిసెంబర్ 22న నోటిఫికేషన్ విడుదల చేశారన్నారు. డిసెంబర్ 22 నుంచి 29 వరకు దరఖాస్తు చేసుకోవాలని చెబుతూనే మరోపక్క డిసెంబర్ 19న అనాధికారికంగా నియమిస్తూ గిరిజన గురుకుల శాఖ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన నాలుగు రోజుల ముందే పోస్టులు కేటాయించి విక్రయించడం నేరమని తక్షణమే ఉద్యోగుల అమ్మకాలకు పాల్పడిన ఆర్సీఓ రాజ్యలక్ష్మీని విధుల నుంచి తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ వినోద్‌నాయక్, జిల్లా నాయకులు బాలాజీనాయక్, విష్ణునాయక్, సుమన్, రాందాస్, బాధితులు హెమేశ్వర్, శ్రీనివాస్, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు. ఏకలవ్య మోడల్ స్కూల్ అవుట్‌సోర్సింగ్ పోస్టులను అమ్ముకున్న వారిని వెంటనే సస్పెండ్ చేయాలని ఏబీవీపీ నగర కార్యదర్శి అచ్చ సుజిత్, సురేష్, గణేష్, పలువురు నాయకులు డిమాండ్ చేశారు.

జిల్లా అభివృద్ధిపై సీఎం కేసీఆర్ స్పష్టత ఇవ్వాలి

మహబూబాబాద్: నేడు సీఎం పర్యటనలో మానుకోట జిల్లా అభివృద్ధిపై సీఎం కేసీఆర్ స్పష్టత ఇవ్వాలని టీడీపీ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు కె రాంచందర్‌రావు బుధవారం డిమాండ్ చేశారు. సునీత, వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ, రాంచంద్రమ్మ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చాలి

మహబూబాబాద్ రూరల్: ప్రభుత్వ భూముల్లో సేద్యం చేసుకుంటున్న రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఐ మండల కార్యదర్శి తండ సందీప్, పార్టీ మండల సహాయ కార్యదర్శి బానోతు లింగ్యానాయక్ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో మహబూబాబాద్ మండలంలోని ముడుపుగల్, దామ్యతండా గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యాలయాల ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, సతీష్, శ్రీను, ఎల్లయ్య, రాములు, శేఖర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

మహబూబాబాద్: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పద్మశాలీ సంఘం నాయకులు బుధవారం ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌కు టెక్స్‌టైల్‌పార్క్ ఏర్పాటు విషయంపై వినతిపత్రం అందజేశారు. సంఘం నాయకులురవి, వెంకన్న, నారాయణ, శ్రీనివాస్ ఈ విషయంపై సీఎం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

‘మానుకోట గడ్డపై అడుగుపెట్టే హక్కులేదు’



మాట్లాడుతున్న భూక్యా మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్: అభివృద్ధి చేయలేని సీఎం కేసీఆర్‌కు మానుకోట గడ్డపై అడుగుపెట్టే హక్కు లేదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ భూక్యా మురళీనాయక్ అన్నారు. డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కంకర అయ్యప్పరెడ్డి ఆదేశాల మేరకు డీసీసీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మురళీనాయక్ మాట్లాడుతూ.. ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను సీఎం కేసీఆర్ ఎన్ని రోజులు మోసం చేస్తారని ప్రశ్నించారు. ఈసారి ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీసీసీ ఉపాధ్యక్షుడు నీరుటి లక్ష్మీనారాయణ, ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు బానోతు ప్రసాద్, మున్సిపల్ వార్డు కౌన్సిలర్ సునీతరవి, నాయకులు ఇంద్రారెడ్డి, పద్మం ప్రవీణ్, నీరుటి సురేష్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తాం



మాట్లాడుతున్న రామారావు

గార్ల: రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఒకేదఫా రూ.2లక్షలు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు అన్నారు. బుధవారం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత్ జోడో మేళా పేరుతో ఈనెల 26 నుంచి హాథ్ సే హాథ్ జోడో యాత్ర ద్వారా ప్రతీ గడపగడపకు రాహుల్‌గాంధీ సందేశాన్ని నాయకులు, కార్యకర్తలు వివరించాలని ఆయన సూచించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడి ఎన్నికకు 22 మంది పార్టీ కార్యకర్తలు దరఖాస్తు చేసుకున్నట్లు వెల్లడించారు. సమావేశంలో వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణగౌడ్, ఎంపీటీసీలు ఎం వెంకట్‌లాల్, రాజకుమారి, సుజాత, శంషాద్‌బేగం, రామకృష్ణ, భీముడు, శ్రీనివాస్, తదితరుల పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ, టీపీటీఎఫ్ క్యాలెండర్ల ఆవిష్కరణ



గార్లలో పీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎంపీపీ శివాజీచౌహాన్ తదితరులు



గంగారంలో టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సంఘం బాధ్యులు

గార్ల: పీఆర్‌టీయూ క్యాలెండర్‌ను ఎంపీపీ శివాజీచౌహాన్ బుధవారం గార్లలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు చింతనిప్పు రమేష్, సోమాని, వైస్ ఎంపీపీ కట్టిబోయిన శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఏటీఎఫ్ క్యాలెండర్..

ఆదివాసీ టీచర్స్ ఫెడరేషన్ (ఏటీఎఫ్) క్యాలెండర్‌ను స్థానిక మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ పూల్‌చంద్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామచంద్రు, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.
గంగారం: విద్యారంగంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే కృషి చేయాలని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సాంబయ్య అన్నారు. మండల కేంద్రంలోని కేజీబీవీ ప్రత్యేకాధికారి సుజాత ఆధ్వర్యంలో టీపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరించారు. సూర్యనారాయణ, పద్మ, పూల, కవిత, సంజీవరాణి పాల్గొన్నారు.

అదనపు పౌష్టికాహారం అందించాలి



టీచర్లకు శిక్షణ ఇస్తున్న సీడీపీఓ ఎల్లమ్మ

గార్ల: బలహీనమైన పిల్లలను గుర్తించి, వారికి అంగన్‌వాడీ కేంద్రాల్లో అదనపు పౌష్టికాహారం అందించడం ద్వారా పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సీడీపీఓ ఎం.ఎల్లమ్మ సూచించారు. బుధవారం మండలంలోని ముల్కనూరు సెక్టార్‌లో అంగన్‌వాడీ టీచర్లకు ఐఎల్ఎ మాడ్యూల్ 11, 12, 13, 14, లపై ఆమె శిక్షణ ఇచ్చారు. బలహీనమైన నవజాత శిశువు సంరక్షణపై టీచర్లకు సవివరంగా వివరించారు. రక్తహీనత, అనారోగ్యంతో ఉన్న పిల్లలను టీచర్లు గుర్తించి, అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం అందించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శారద, అంగన్‌వాడీ టీచర్లు నీలాదేవి, తదితరులు పాల్గొన్నారు.

‘చదువుతో ప్రపంచాన్ని జయించవచ్చు’



హెచ్‌ఎంకు నగదు అందజేస్తున్న ప్రిన్సిపాల్

మరిపెడ రూరల్: చదువును మించిన ఆస్తిలేదని, చదువుతో ప్రపంచాన్ని జయించవచ్చని మరిపెడ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ వి.శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని తానంచర్ల హైస్కూల్‌లో పాఠశాల హెచ్ఎం పసునూటి జనార్ధన్ అధ్యక్షతన విద్యార్థులకు బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులకు అదనపు స్టడీ నిర్వహిస్తున్న సందర్భంగా విద్యార్థుల అల్పాహారం కోసం కళాశాల తరఫున రూ.2వేలు అందజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు వీరస్వామి, మురళీమోహన్, రమణ, చంద్రబాను, ఉపాధ్యాయులు దేవేందర్, త్రివేణి, రాజు, యాదగిరి, సాంబశివరావు, ఉపేందర్ పాల్గొన్నారు.

పరిహారం చెల్లించాలంటూ ధర్నా



ధర్నా చేస్తున్న భూనిర్వాసితులు

గార్ల: సీతారామ ప్రాజెక్ట్ కెనాల్ కింద భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు పరిహారం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో భూనిర్వాసితులు గార్లలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. నేడు సీఎం కేసీఆర్ మహబూబాబాద్ పర్యటనకు వస్తున్నందున సమస్యను కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తామని ఆయన పేర్కొన్నారు. ధర్నా అనంతరం తహసీల్దార్ రాముకు రైతులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో భూనిర్వాసితులు సంధ్యా, వెంకన్న, మోహన్, రాందాసు, రాజు, సంతూలాల్, శ్రీను, బంగారి, పంతులు, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని సెలవు రోజుగా ప్రకటించాలి



కురవి: డీటీకి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కురవి: ఫిబ్రవరి 15వ తేదీన సేవాలాల్ మహారాజ్ జయంతిని ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటించాలని సేవాలాల్ సేన ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయ అధికారికి వినతిపత్రాన్ని సంఘం నాయకులు అందజేశారు. కార్యక్రమంలో సేవాలాల్ సేన డోర్నకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ భూక్య నరేష్‌నాయక్, వీరన్ననాయక్, రామునాయక్, రాందాస్‌నాయక్ పాల్గొన్నారు. అలాగే సేవాలాల్ సేన ఆధ్వర్యంలో సీరోలు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.
మహబూబాబాద్: ఫిబ్రవరి 15న సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వెంకన్న డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. నందులాల్, రాంబాబు, పద్మ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సంక్రాంతి సంబురాలు



మహబూబాబాద్ అర్బన్: ఏకశిల హోలీ ఏంజెల్స్ పాఠశాలలో వేడుకలు..



కురవి: భోగి మంటల వద్ద నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

కురవి/మహబూబాబాద్ అర్బన్: కురవి మండల కేంద్రంలోని నాగార్జున విద్యాలయంలో, మానుకోట జిల్లా కేంద్రంలోని ఏకశిల హోలీ ఏంజెల్స్ పాఠశాలల్లో బుధవారం ముందస్తుగా సంక్రాంతి వేడుకలను నిర్వహించార. కార్యక్రమంలో హెచ్ఎం భూక్య రవి, కరస్పాండెంట్ శ్రీలత, ప్రిన్సిపాల్ రమేష్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాధా, సుకన్య, విజయనిర్మల, మమత, పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

కేసముద్రం: అసంఘటిత కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన సంఘం అనుబంధ సూర్య ట్రాన్స్‌పోర్ట్స్ హమాలీ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి శేఖర్, లింగస్వామి, మౌలాన, యాకన్న పాల్గొన్నారు.

బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

నెహ్రూసెంటర్: బీసీలు అన్నిరంగాల్లో వెనకబడి ఉన్నారని బీసీల అభివృద్ధికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్‌రామరాజు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బీసీ గణన చేపట్టి బీసీల అభ్యున్నతికి పాటుపడాలన్నారు.

ఆర్థికసాయం

కేసముద్రం: కేసముద్రంవిలేజ్‌కి చెందిన రంగోజు సమ్మయ్య(60) మంగళవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబానికి ప్రముఖ వ్యాపారి చిల్లంచర్ల సతీష్ రూ.6వేలు, ముదిరాజ్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీలం దుర్గేష్ రూ.5వేలు, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వీరన్నయాదవ్ రూ.5వేలు, మహేందర్ రూ.5వేలు, బీజేపీ రాష్ట్ర నాయకుడు జాటోత్ హుస్సేన్‌నాయక్ అందజేసిన రూ.5వేలను మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు.

స్వామి వివేకానంద ఆదర్శనీయుడు

మహబూబాబాద్ అర్బన్: స్వామి వివేకానంద ఆదర్శనీయుడని భారత్ వికాస్ పరిషత్, తెలంగాణ ప్రాంత గ్రామ వికాస యోజన కన్వీనర్ నలసాని ప్రభాకర్‌రెడ్డి అన్నారు. వివేకానంద జయంతి పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని గాదెరుక్మారెడ్డి మెమోరియల్ స్కూల్‌లో భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం స్వామి వివేకానంద జీవిత చరిత్రపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. కోశాధికారి గణేష్, హెచ్ఎం కమ్మగాని కృష్ణమూర్తి పాల్గొన్నారు.

విద్యార్థుల ఆకలి తీర్చడం అభినందనీయం

తొర్రూరు: పేద విద్యార్థుల ఆకలి తీర్చడం అభినందనీయమని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ అన్నారు. ఎర్రబెల్లి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో బుధవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ నారాయణ, అధ్యాపకులు సువర్ణ, నర్సయ్య పాల్గొన్నారు.

పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

పెద్దవంగర: బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని సీఆర్పీ రమాదేవి అన్నారు. బుధవారం మండలంలోని గంట్లకుంట, అమర్‌సింగ్‌తండా గ్రామాల్లో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి బడి మానేసిన పిల్లల వివరాలను సేకరించారు.

దుగ్యాల సేవలు చిరస్మరణీయం

తొర్రూరు: మాజీ ఎమ్మెల్యే దుగ్యాల సేవలు చిరస్మరణీయమని రైతుబంధు సమితి జిల్లా కమిటీ సభ్యులు రామసహాయం కిషోర్‌రెడ్డి అన్నారు. దుగ్యాల శ్రీనివాసరావు వర్ధంతిని పురస్కరించుకుని డీఎస్ఆర్ ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు వెల్తూరి మల్లేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ప్రతినిధులు సంతోష్, లక్ష్మణ్, దశరథం, నరేష్, రాజు, అమీర్ పాల్గొన్నారు.

ఉక్కు పరిశ్రమపై స్పష్టత ఇవ్వాలి

బయ్యారం: జిల్లా పర్యటనకు వస్తున్న సీఎం కేసీఆర్ బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నిర్మాణంపై స్పష్టత ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్ బుధవారం డిమాండ్ చేశారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

కురవి: ఈనెల 13, 14వ తేదీల్లో సంగారెడ్డిలో జరిగే టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని సంఘం మండల ప్రధాన కార్యదర్శి కె.ప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజి)లోని జెడ్పీ హైస్కూల్ ఆవరణలో మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బాబు, లక్ష్మణ్‌రావు, ఎల్లయ్య పాల్గొన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

నెల్లికుదురు: స్థానిక ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి ప్రవేశ పరీక్షతోపాటు 7నుంచి 10వ తరగతిలో ఏర్పడే ఖాళీలను భర్తీ చేయడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ఈనెల 10నుంచి వచ్చే నెల (ఫిబ్రవరి) 15వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని, ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అల్పాహారం అందజేత

పెద్దవంగర: విద్యార్థులు ఇష్టపడి చదివితే విద్యలో రాణిస్తారని సర్పంచ్ సల్లెండి మంజుల సుధాకర్ అన్నారు. బుధవారం మండలంలోని అవుతాపురం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు సొంత ఖర్చులతో అల్పాహారం అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం భిక్షపతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి

నెహ్రూసెంటర్: సీపీఐ, కాంగ్రెస్, బీజేపీ, టీఆర్ఎస్ నాయకులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్ అన్నారు. కోర్టు కేసులో భాగంగా బుధవారం జిల్లా కోర్టుకు వివిధ పార్టీల నేతలు హాజరయ్యారు. కోర్టుకు హాజరైన వారిలో సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి రేషపల్లి నవీన్, కాంగ్రెస్ నాయకులు ఇంద్రారెడ్డి, భిక్షపతి, బీజేపీ నాయకులు రాజు, బీఆర్ఎస్ నాయకుడు చంద్రమౌళి ఉన్నారు.

వేదామృతంపై అభ్యంతరమెందుకు

మరిపెడ రూరల్: ప్రకృతి పానియమైన నీరాకు వేదామృతం పేరు పెడితే కించపరిచినట్లు ఎలా అవుతుందని గోపా మండలం కార్యదర్శి లింగాల మహేష్‌గౌడ్ అన్నారు. బుధవారం మాట్లాడుతూ.. కల్లు నీరా పానియాలు ఆయుర్వేదానికి చెందినవనే విషయాన్ని బ్రాహ్మణ సంఘాలు గుర్తించాలన్నారు.

అనారోగ్యంతో ముగ్గురి మృతి

దోర్నకల్: డోర్నకల్‌కు చెందిన ముగ్గురు అనారోగ్యంతో ఒకేరోజు మృతి చెందడంతో బుధవారం స్థానికంగా విషాదం నెలకొంది. డోర్నకల్‌కు చెందిన ప్రముఖ వీడియోగ్రాఫర్ వడ్డె శ్రీనివాసరావు(48), అంబేడ్కర్‌నగర్‌కు చెందిన పెయింటర్ టోనీ(42), బ్యాంక్ స్ట్రీట్‌కు చెందిన అంబటి సాయిభార్గవి(27) మృతి చెందారు.


తండ్రికి తలకొరివిపెట్టిన కూతురు

మహబూబాబాద్ రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని జమాండ్లపల్లి గ్రామానికి చెందిన కుక్కమూడి ఉప్పలయ్య (నల్లాల ఆపరేటర్ మున్సిపల్ కార్మికుడు) అనారోగ్యంతో బుధవారం మృతి చెందాడు. మృతుడికి ముగ్గురు కుమార్తెలు మౌనిక, నీలిమ, దుర్గ ఉన్నారు. మగ పిల్లలు లేనందున పెద్ద కుమార్తె మౌనిక తండ్రికి తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించింది. మున్సిపల్ వైస్ చైర్మన్ మహమ్మద్ ఫరీద్, నాయకుడు భూక్య మురళీ నాయక్, కౌన్సిలర్లు బండి ఇందిర వెంకన్న, జ్యోత్స్నశివకుమార్, తదితరులు పరామర్శించారు. మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి అంత్యక్రియల కోసం మున్సిపాలిటీ ద్వారా రూ.10వేల ఆర్థికసాయం చేశాడు.

వెల్‌కమ్ సీఎం అంటూ ప్రదర్శన

కేసముద్రం: జిల్లా కేంద్రంలో నూతన కలెక్టర్ కార్యాలయాన్ని ప్రారంభించేందుకు గురువారం సీఎం కేసీఆర్ వస్తున్న సందర్భంగా, బుధవారం మండలంలోని నర్సింహులగూడెం జీపీలోని ప్రాథమిక పాఠశాలలో గులాబీ రేకులతో వెల్‌కమ్ సీఎం కేసీఆర్ అంటూ ఫ్లకార్డులపై అంటించి ప్రదర్శించారు.

షూటింగ్‌బాల్ క్రీడలో రాణించాలి



రాష్ట్ర జట్టుతో అధ్యక్షుడు శ్రీనివాస్

తొర్రూరు: షూటింగ్‌బాల్ క్రీడలో రాణించేందుకు విద్యార్థులు కృషి చేయాలని షూటింగ్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్ అన్నారు. ఈనెల 13 వరకు విజయవాడలో జరిగే జాతీయ స్థాయి షూటింగ్‌బాల్ పోటీల్లో పాల్గొనే రాష్ట్ర జట్టు సభ్యులకు బుధవారంరూ.1.50 లక్షల విలువ చేసే క్రీడా దుస్తులను అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ క్రీడాకారులకు అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య, వెంకన్న, మల్లయ్య, ఉపేందర్, యాకేందర్, శ్రీకాంత్, మురళి పాల్గొన్నారు.